# ఫాహియాన్

ఫాహియాన్ చైనాలోని షాంఘై నగరంలో నివసించే బౌద్ధ భిక్షువు. క్రీ.శ 370 ప్రాంతంలో కంగే వంశంలో ఈయన జన్మించాడు. చిన్నతనంలోనే తల్లి తండ్రులని కోల్పోవటం వల్ల ఒక బౌద్ధ మఠంలో పెరిగి పెద్దవాడు అయ్యాడు. "వినయ పిటక" అనే ఒక బౌద్ధ గ్రంథాన్ని తనతో తీసుకుని పోవటానికి భారతదేశానికి వచ్చాడు అని వినికిడి.

చంద్రగుప్త విక్రమాదిత్యుడి కాలంలో (క్రీ.శ 375 - 418) ఈయన 405 లో భారతదేశం సందర్శించి తక్షశిల, రాజగృహం, గయ, కాశీ, అయోధ్య, పాటలీపుత్రం, కపిలవస్తు, తామ్రలిప్తి మొదలయిన ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాలు 6 ఏళ్ళ పాటు తిరిగి , తన యాత్రాచరిత్ర గ్రంథంలో ఆ విశేషాలు అన్నీ వివరించాడు.

గుప్తరాజుల కాలం నాటి దేశ పరిస్థితులు, సాంఘికాచారాలు, భారతీయుల సౌశీల్యం, మతవిశ్వాసాలు మొదలయినవి కూడ ఈ గ్రంథంలో వివరించాడు. ఆ కాలపు చరిత్రని రాయటానికి "ఫాహియాన్" రచనలు ముఖ్యమయిన అధారాలుగా చరిత్రకారులకి ఉపయోగపడినాయి అని చెపుతారు.

"ఫాహియాన్" అనేది ఇతనికి మతసంబంధమయిన బిరుదు.ఆ పేరుకి అర్థం "బౌద్ధ ధర్మాధికారి" అని.

చరిత్రకి అంతగా సేవ చేసిన ఫాహియాన్ 82 సంవత్సరాల వయసులో "కింగ్ బౌ" పట్టణంలో ' సిన్ను ' అనే బౌద్ధారామంలో తనువు చాలించాడు.



Vamsi M Maganti www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అదర్రా పిల్లలూ - సుప్రసిద్ధ చైనా యాత్రికుడు - ఫాహియాన్ గురించిన విశేషాలు.

Keywords: phAhiyAn, fAhiyan, takshaSila, rAjagRham, gaya, kASI, ayOdhya, pATalIputram, kapilavastu, tAmralipti, chandragupta vikramAdityuDu, gupta rAjulu, chaina yAtrikuDu, vinaya piTaka



PDF created with pdfFactory trial version www.pdffactory.com